ఠ్క ర్ :

# హనుమంతుని స్వప్నంలో ఆంధ్రరాష్ట్రం

★ సోమసుందర్ ★

అభాగ్యుని అనంతకోటి ఆశల్లాగ కోటియోజనాల దీర్ఘంగా వాలాన్ని పెంచుకున్నాడు, హనుమంతుడు. మనవాలాన్ని స్ప్రింగ్‌లా, చుట్టలు, చుట్టలుగా చుట్టుకొని, రావణబ్రహ్మ సింహాసనం అంతపున్నతంగా పేర్చుకుని, ఆసనం అమర్చుకొన్నాడు. ఆసనశుద్ధిగా కూర్చున్నాడు, హనుమంతుడు.

కూర్చుని మోకాళ్ళపై బుర్రపెట్టుకున్నాడు. పెట్టుకుని ఏడవడం ప్రారంభించాడు. వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు హనుమంతుడు. మాసిన, జడలు కట్టిన జీబురుగడ్డంలోకి చొచ్చుకుపోయాయి కన్నీళ్లు. ఏడ్చి, ఏడ్చి అలాగే. అలాగే నిద్రపోయాడు, హనుమంతుడు.

నిద్రలో స్వప్నం ... స్వప్నంలో తన మాతృదేశం స్వరాష్ట్రం సంపాదించుకొంది. ముక్కోటి ఆంధ్రులు ఒక్కపైై వినసిస్తున్నారు. కలకలలాడుతూ, శోభాయమానంగా వెలిగిపోతోంది, తెలుగుతల్లి! విశాలాంధ్రలో ప్రజారాజ్యం కన్నులు పండువుగా కనిపిస్తోంది— తీయనికల కంటున్నాడు హనుమంతుడు.

ఇంతకీ హనుమంతుడికీ, ఆంధ్రరాష్ట్రానికీ సంబంధమేమిటి చెప్మా? అని అనుమానిస్తున్నావు. నాకు తెలుసు .. ప్రశ్నించడానికి ఉపక్రమిస్తున్నావు కూడాను.—నీ సందేహ నివృత్తి చేయడంకూడా నాకు ధర్మమే।

నిజమే!—హనుమంతుడు ఆంధ్రుడా లేక తమిళుడా అన్న వివాదం అనేక రోజులనుంచి తెలుగుపత్రికా రాజాలలో రాద్ధాంతంగా పరిణమించినమాట వాస్తవమే! కాని, ఒక్క విషయం నీకు తెలీదన్నమాట "ఆంధ్రులు-వారిపూర్వులు" అనేవిషయంపై తీవ్రంగా పరిశోధనలు జరుపుతున్న పూనాలోని భండార్కర్ ఇన్స్టిట్యూట్ వారు, "హనుమంతుడు ఆంధ్రుడే" అని ప్రకటించినట్లు ఈ మధ్యనే లాబీవర్గాల వారు అత్యంత విశ్వసనీయంగా తెలియపర్చారు. కాబట్టి హనుమంతుడు ఆంధ్రుడా, తమిళుడా అనే విషయంలో వివాదం అనవసరం! ఇచ్ఛితంగా హనుమంతుడు ఆంధ్రుడేనని నొక్కి వక్కాణించగలం!

అందుచేతనే, ఆంధ్రుడైన హనుమంతుడు అజరామరుడైన హనుమంతుడు — ఆంధ్రరాష్ట్రాన్ని స్వప్నంలో సందర్శించుతున్నాడు.

జనం తండోపతండాలుగా జండాలు పట్టుకొని ఏవేవో సిచ్చికేకలు వేసుకుంటూ వెళ్ళిపోతున్నారు కలకల ధ్వనితో అంతా నిండిపోయింది లోకం.

బంగారు కలలుగంటున్న హనుమంతుడికి, నిద్రాభంగం వాటిల్లేటట్టు, అదె కారణం! కళ్లు నులుముకుని లేచాడు, బహుశా తన కలలు నిజాలైనవేమో అనుకున్నాడు హనుమంతుడు, అడిగేశాడు కూడాను.

"ఏ పట్రా! ఆంధ్రరాష్ట్రం వచ్చిందా?" అని,

"ఇంకా లేదు ప్రభూ! భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది అందుకే ఈ ఉత్సవం!" ప్రజాకంఠం సమాధాన మిచ్చింది.

కళ్లు పెద్దవిచేశాడు... బాగా పరికించి చూశాడు హనుమంతుడు !

అప్పుడు తెలిసింది—తన కలలింకా కలలే నని వచ్చిన "స్వరాజ్యం"తో ఆంధ్రరాష్ట్రానికి వీసమెత్తుకూడా సంబంధంలేదనీ . గ్రహించాడు హనుమంతుడు.

"నా స్వప్నాలన్నీ విఫలమై పోవలసిందేనా ?"— ప్రశ్నించుకున్నాడు హనుమంతుడు. ఆకాశం మూగినోము పట్టింది. సమాధానం రాలేదు తన కలలన్నీ జ్ఞప్తికి తెచ్చుకున్నకొద్దీ ఆపుకోలేని దుఃఖం ఆక్రమించింది: మళ్లీ ఏడ్చి ఏడ్చి .. అలాగే నిద్రపోయాడు హనుమంతుడు.

దీర్ఘంగా నిద్రపోయాడు హనుమంతుడు. నిద్రలో కలకంటున్నాడు .. ఆంధ్రరాష్ట్రం స్వయంనిర్ణయ సూత్రంపై విడదీయబడింది ... అన్యరాష్ట్రీయుల దోపిడీకూడా అంతమైంది తిండికీ బట్టకీ లోటులేకుండా తృప్తిగా ఉంటున్నారు ప్రజలు మళ్లీ కల కన్నాడు హనుమంతుడు !

చుట్టూ భీకరమైన శబ్దాలు చెలరేగినా నిద్రాభంగంకాలేదు. హాయిగా నిద్రపోతూనే ఉన్నాడు, హనుమంతుడు.

అంతమాత్రంలో అతని చెవుల్లో చెట్లు మొలిచే యనుకోవడం శుద్ధపొరపాటు:— హనుమంతుడు పూర్వం తపస్సు చేశాడు .. దేముడుకూడా ప్రత్యక్షమయ్యాడు . "ఏం కావాలో కోరుకో !" అన్నాడు దేవుడు. అప్పుడు హనుమంతుడడిగాడు: "మా మేనమామ చాలా అదృష్టవంతుడు—అతని చెవులో వెంట్రుకలున్నాయి. నాకూ అలాంటివి ప్రసాదించు భగవాన్!" అని ...తథాస్తు అన్నాడు, దేముడు! అంతర్ధానమయ్యాడు. దేవుణ్ణి స్మరించుకుంటూ కళ్లు తెరిచేసరికి, శ్రవణపుటాల్లో కేసరములు పల్లవించాయి.... చూసుకుని మురిసిపోయాడు హనుమంతుడు....సంతోషంగా జబ్బలు చరుచుకుంటూ, యింటికి—అంటే ఆంధ్రదేశానికి వచ్చేశాడు, అంధ్రుడైన హనుమంతుడు.

వచ్చినప్పటినుంచీ అదృష్టంకోసం నిరీక్షిస్తునే ఉన్నాడు ఆంధ్రరాష్ట్రంకోసం కలలు కంటూనే ఉన్నాడు పాపం - హనుమంతుడు .

రణగొణధ్వనితో చుట్టూ మూగారు జనం . జన సమూహంలో కోలాహలం చెలరేగుతోంది ప్రజాఘోష తీవ్రతరం అవుతోంది. అయినా హనుమంతుడు!

మెరుపులాంటి ఉపాయంతోచింది జనానికి . గాంధీజీ మరణంతో జాతీయగీతాన్ని ప్రారంభించారు భక్తిగా .. హనుమంతునికి చేరువగా సమీపించారు ప్రజలు . "రఘుపతిరాఘవ రాజారాం - పతితపావన సీతారాం. " భజన ప్రారంభించారు ప్రజలు. పాటలయాగా హనుమంతుని చెవి కదలడం ప్రారంభించింది మెల్లగా ఆఖరికి మేలుకొన్నాడు హనుమంతుడు. ప్రజలు 'వైష్ణవజనతో... పాడేరో లేదో తెలియదు హనుమంతుడు కదలడంతోచే, "మాకేం సెలవిస్తావు స్వామీ! " అని దీనంగా అడిగారు ప్రజలు

హనుమంతుడు మేల్కొన్నాడు. కళ్లునులుముకున్నాడు ఎంతకాలానికి విన్నానురా - ఈ కలియుగంలో ఆ మధురగానం అనుకున్నాడు చుట్టూ కలయచూశాడు. తోసుకుంటూ ముందుకు వచ్చిన నరపుంగవుడు హనుమంతుని మెడలో పూలమాల అలంకరించాడు... ఆశ్చర్యచకితుడై ప్రశ్నించాడు.

"ఏమర్రా! ఆంధ్రరాష్ట్రం వచ్చిందా?" అని.

"లేదు ప్రభూ - ఆంధ్రరాష్ట్రావశ్యకతను గురించి పరిశోధన జరపడానికి థార్ కమిటీ వేంచేసింది స్వామీ మమ్మల్నేమి విజ్ఞప్తి చేయమని సెలవిస్తావు స్వామీ !" అన్నారు ప్రజలు-

"థార్ కమిటీయా ?—నా శ్రాద్ధంకమిటీ ఏం గాదూ? వచ్చి ఏం చేస్తుందేమిటి ?... ఆంధ్రి

రాష్ట్రం అవసరమా కాదా అని చర్చిస్తుందా? ఏడ్చినట్టేవుంది! .... మీరా కమిటీ ముందుకి పోనక్కర్లే దసలు. ఇలాంటి గుడ్డికమిటీలను వేయడం ఇంగ్లీషువాళ్లు నేర్పారు గాబోలు— వెళ్ళిపోతూ." క్షణం మౌనం వహించాడు హనుమంతుడు. ప్రజలూ నిశ్శబ్దంగానే వింటున్నారు.

మళ్లీ ప్రారంభించాడు హనుమంతుడు; "ఈ మహాఘనకార్యం కోసమా నా తపస్సంతా భంగ పరిచారు? ఈ మాత్రం సౌదిబ్యానికి వెధవ పూల మాల లెందుకోయ్! అకలేసి చస్తుంటేను... !" విసురుగా, దూకుడుగా అన్నాడు. కోపంతో మండిపోయాడు హనుమంతుడు.

ఇంతలోకే, భక్తకోటిలోంచి, హనుమంతుని కోపానికి కారణం గ్రహించిన ఎవరో పిపీలిక డొక్క టెంకాయ సమర్పించాడు, దాన్నొక గుద్దు గుద్ది, ఒక్క గుటకలో లేదనిపించాడు హనుమంతుడు.

హనుమంతు డుశాంతించాడు, ప్రజలు మనవి చేసుకోవడం ప్రారంభించారు, "స్వామీ తమరు అలా అనడానికి వీల్లేదు. ఈ కమిటి మన ప్రజా ప్రభుత్వం వారిచే నియమించబడింది. దీని ద్వారా ఆంధ్రరాష్ట్ర ఆగమనం నిశ్చయం. కాబట్టి - మే మేమని విజ్ఞప్తిచేయాలో సెలవీయండి స్వామీ!" అన్నారు ప్రజలు.

ఇలాంటి కమిటీలద్వారా కార్యం సానుకూల మవుతుందని కలలోనైనా అనుకోలేదు హనుమంతుడు. అయినా తన ప్రజలు తన్నే వ్యతిరేకించే పరిస్థితి ఏర్పడ్డం ఉభయత్రా శ్రేయస్కరం కాదనుకున్నాడు. ఆ వుద్దేశ్యంతోనే యిలా అన్నాడు హనుమంతుడు-

"మీరు తక్షణమేపోయి, ఆంధ్ర రాష్ట్రము కడుంగడు వాంఛనీయమనియు అచిరకాలముననే సిద్ధించక పోయినచో విషమపరిస్థితు లేర్పడగల వనియు, ఆ రాయ బారులతో నుడువుడు! పొండు!" అని పురిమాడు హనుమంతుడు.

'చిత్తం!' అంటూ, కోలాహలంగా కలకల ధ్వనులు చేసుకుంటూ వెళ్ళిపోయారు ప్రజలు.

కమిటీలట.... కమిటీలు!— ఈ కమిటీలు తల వెంట్రుకవాసి కార్యమైనా సాధించవు. పైగా ఆంధ్రుడు శాశ్వతం గానిర్భాగ్యుడయే ఏర్పాట్లన్నీ చేస్తాయి. కమిటీలట.. కమిటీలు! అనుకుంటూ సణుక్కున్నాడు హనుమంతుడు. ఆలోచించుకుంటున్నాడు.... నా మధుర స్వప్నాలు నిష్ఫలమై పోగూడదు! దృఢంగా సంకల్పించుకున్నాడు, హనుమంతుడు. అలాగే నిద్రపోయాడు: అయితే ఈమాటు మాత్రం ఏడవలేదు.

నిశ్చింతగా నిష్పూచీగా అలాగే దీర్ఘంగా నిద్రపోయాడు హనుమంతుడు. నిద్రలో కలలేమీ రాలేదని చెప్పడానికి వీల్లేదు... ఆంధ్రరాష్ట్రం. .. సస్యశ్యామలం.. శోభాయమానం విశాలాంధ్రలో ప్రజారాజ్యం... ముక్కోటి ప్రజల సౌఖ్యమయ జీవితం... !— బంగారు కలకన్నాడు. అనేక రోజులు నిద్రపోయాడు హనుమంతుడు.

మళ్ళీ ప్రజలు తండోపతండాలుగా ప్రజలు. ఈమాటు మాత్రం సంతోషంగా కలకలధ్వనులు చేయడంలేదు. జనసందోహంలో కోలాహలం చెలరేగడం లేదు. వెక్కి-వెక్కి ఏడుస్తోంది ప్రజ.... జనకంఠం రుద్ధమయింది - అప్పుడప్పుడు "మాకేమిటి దారి స్వామీ!" అనేమాటలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి జనంలోంచి.

ఏదోవిపత్తు సంభవించిందని తెలుసుకున్నాడు అదృష్టంకోసం నిరీక్షిస్తున్న హనుమంతుడు,

ప్రజలు ఘోరంగా విలపించారు. అయినా ఆలోచన స్ఫురించవేదు హనుమంతుడి కింకా....

అలాగే ప్రజలు చక్ర వాకాలవంటి కన్నులతో హనుమంతుని ఏచస్సుధా వృష్టికోసం నిరీక్షిస్తూ నిలబడ్డారు ప్రజలు. తీవ్రాతి తీవ్రంగా ఆలోచిస్తున్నాడు హనుమంతుడు.

కొరియానుంచి కకీచేసి, సోవియట్ సైన్యాలు వెళ్ళిపోయాయి!—హనుమంతుడింకా ఆలోచన స్ఫురించలేదు.

కమ్యూనిస్టుల పోరుపడలేక చైనా ప్రెసిడెంట్ చాంగ్‌కై షేక్ తనపదవికి రాజీనామా ఇచ్చాడని ధృవపడని వార్తలు ప్రకటించాయి. ఇంకా హనుమంతుడికి ఉపాయం తట్టలేదు!

పన్నెండు వారాల తీవ్ర వాదోపవాదాల అనంతరం ప్రపంచశాంతికి కావలసినంత చిచ్చురగిల్చి అనంతరం—భద్రతా సమితి శాంతి భద్రతలతో ముగిసింది—అయినా హనుమంతుడికి ఆంధ్ర రాష్ట్ర సముపార్జనానిమిత్తం మార్గాంతరంవ్యక్తం కాదు.

కావి మానకుండా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ఉపాయాన్ని శోధిస్తున్నాడు హనుమంతుడు

ఆంధ్రుడైన హనుమంతుడికి అంత త్వరగా స్ఫురించదు ఉపాయం. స్ఫురించిందా యింక దానికి తిరుగులేదు. తనబలం తనకు తెలీని హనుమంతుడు ఏ ఉపాయంవల్ల ఏ మపాయముందో నని వెనకాముందూ తటపటాయిస్తున్నాడు.

సముద్ర లంఘనానికి కావలసిన జనసత్వాలున్నాయనీ బాధల విముక్తికి సరిపోయిన మేధస్సంపద వుందనీ ఎవరేనా తెలియచెబితేకాని తెలియదు ఆంధ్రుడైన హనుమంతుడికి.

అందుకోసమే ఆ అనుకూలమైన సంహాకోసమే ఎదురుచూస్తున్నాడు హనుమంతుడు! జనసందోహంలో కోలహలం చెలరేగుతోంది. మార్గాంతరం కోసం త్వరపడుతున్నారు ప్రజలు! ప్రజలఓరిమి నన్నగిల్లుతోంది. అయినా తాపీగా యోచిస్తున్నాడు హనుమంతుడు.

యోచించి యోచించి ఉత్తమ పురుషైక వచనంలో సంబోధనా ప్రథమావిభక్తిలో తన్ను తనే హెచ్చరించుకున్నాడు హనుమంతుడు.

"ఓఆంధ్రుడా!—తస్మాత్ జాగ్రత జాగ్రతా" అని హనుమంతుడికీ జడ భరతుడికీ ఉన్న దగ్గరి చుట్టరికం గురించీ తెలుసుకోడానికి ప్రయత్నించడం అప్రస్తుతం.

హెచ్చరించుకున్న హనుమంతుడు కట్లువిడిన తెలుగుతల్లిని శోభాయమానమైన విశాలాంధ్రని, స్వప్నంలో సందర్శించుతున్నాడు.

# ★ గాఢ స్నేహం ★

● ఘట్టి కృష్ణమూర్తి

వాళ్లిద్దరికీ సంబంధం యేమిటో అంతవరకూ నాకు తెలీదు. ఒక రోజున బజారులో నుంచుని ఇద్దరూ మాట్లాడుకుంటూ వుండడంమాత్రమే యెరుగుదును. అయినా వాళ్ళ ఆంతర్యం నాకు తెలీయదనే చెప్పాలి.

అందులో ఒకడు నాకు స్నేహితుడు.

ఒక సాయంత్రం యిద్దరం కలసి రోడ్డు వెంట నడుస్తుంటే అతడు వచ్చి నాతో వున్న వీడికి 'నమస్తే' అన్నాడు. సంప్రదాయం ప్రకారం వీడూ అన్నాడు. తరువాత నన్ను పరిచయం కూడా చేశాడు. అతడు సిగరెట్ పాకెట్ తెరచి చేతికిచ్చాడు ముగ్గురం ముట్టిచాం.

గాలిలోకి పొగలు వూదుతూ సరదాగా నడిచి పోతుంటే చూసినవాళ్లు మేము ముగ్గురమూ ఒకే తరగతికి చెందిన ఆంతరంగిక స్నేహితులని అనుకున్నారేమో ..నాకు ఏం తెలుస్తుంది? ...

ఒక సందు దగ్గిరకు రాగానే కొత్తగా వచ్చిన అతడు నన్ను గురించి యేదో మదనపడుతున్న వాడిలా వీడివంక చూశాడు ప్రశ్నార్థకంగా. వార్లభావం అంత తొందరగా ఊహించుకోలేక పోయినా. అప్పటికే ఏడు గంటలయినందువల్ల రేడియో దగ్గిరవార్తలు విని యింటికి వెడతానని నేను తప్పుకొన్నాను. వాల్లిద్దరూ సందు మలుపు తిరిగి వెళ్లిపోయారు.

రాత్రి తొమ్మిదిన్నర గంటలకి వాసవీ నేనూ భోజనంచేసి రెండో ఆట సినిమాకి బయల్దేరి వెడుతున్నాం. వాల్లిద్దరూ చెరొక స్త్రీని వెంట బెట్టుకుని మా ముందు నడిచి పోతూ వుండడం దీపాల ముందర స్పష్టంగా గమనించాము.

వాళ్ల వెంటవున్న ఇద్దరు పడుచులూ ఆ సందులోనే వుంటున్న వాళ్ళనీ, కులవృత్తిని ఆధారం చేసుకు జీవించే వేశ్యాంగనలనీ వాసవికీ నాకూ కూడా తెలుసు మీదు మిక్కిలి వాల్లిద్దరూ అక్కచెల్లెళ్లుకూడాను. ఇక వీళ్ళ ఆంతర్యం యెంత గాఢమైనదో తెలుసుకోడానికి మాకు అట్టేసేపు పట్టలేదు.

కమ్యూనిస్టుల పోరుపడలేక చైనా ప్రెసిడెంట్ చాంగ్‌కై షేక్ తనపదవికి రాజీనామా ఇచ్చాడని ధృవపడని వార్తలు ప్రకటించాయి- ఇంకా హనుమంతుడికి ఉపాయం తట్టలేదు!

పన్నెండు వారాల తీవ్ర వాదోపవాదాల అనంతరం ప్రపంచశాంతికి కావలసినంత చిచ్చురగిల్చి అనంతరం—భద్రతా సమితి శాంతి భద్రతలతో ముగిసింది—అయినా హనుమంతుడికి ఆంధ్ర రాష్ట్ర సముపార్జనానిమిత్తం మార్గాంతరంవ్యక్తం కాదు.

కాని మానకుండా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు- ఉపాయాన్ని శోధిస్తున్నాడు హనుమంతుడు.

ఆంధ్రుడైన హనుమంతుడికి అంత త్వరగా స్ఫురించదు ఉపాయం- స్ఫురించిందా యింక దానికి తిరుగులేదు- తనబలం తనకు తెలీని హనుమంతుడు ఏ ఉపాయంవల్ల ఏ మపాయముందోనని వెనకాముందూ తటపటాయిస్తున్నాడు.

సముద్ర లంఘనానికి కావలసిన జనసత్వాలున్నాయనీ బాధల విముక్తికి సరిపోయిన మేధస్సంపద వుందనీ ఎవరేనా తెలియచెబితేకాని తెలియదు ఆంధ్రుడైన హనుమంతుడికి.

అందుకోసమే ఆ అనుకూలమైన సంఘటన కోసమే ఎదురుచూస్తున్నాడు హనుమంతుడు! జనసందోహంలో కోలాహలం చెలరేగుతోంది. మార్గాంతరం కోసం త్వరపడుతున్నారు ప్రజలు! ప్రజలఓరిమి సన్నగిల్లుతోంది. అయినా తాపీగా యోచిస్తున్నాడు హనుమంతుడు.

యోచించి యోచించి ఉత్తమ పురుషైక వచనంలో సంబోధనా ప్రథమావిభక్తిలో తన్ను తనే హెచ్చరించుకున్నాడు హనుమంతుడు.

"ఓ ఆంధ్రుడా!—తస్మాత్ జాగ్రత జాగ్రత"

అని హనుమంతుడికీ జడ భరతుడికీ ఉన్న దగ్గరి చుట్టరికం గురించీ తెలుసుకోడానికి ప్రయత్నించడం అప్రస్తుతం.

హెచ్చరించుకున్న హనుమంతుడు కట్టువిడిన తెలుగుతల్లిని శోభాయమానమైన విశాలాంధ్రని, స్వప్నంలో సందర్శించు తున్నాడు-

# ★ గాఢ స్నేహం ★

● ఘట్టి కృష్ణమూర్తి

వాళ్లిద్దరికీ సంబంధం యేమిటో అంతవరకూ నాకు తెలీదు. ఒక రోజున బజారులో నుంచుని ఇద్దరూ మాట్లాడుకుంటూ వుండడంమాత్రమే యెరుగుదును. అయినా వాళ్ళ ఆంతర్యం నాకు తెలియదనే చెప్పాలి.

అందులో ఒకడు నాకు స్నేహితుడు.

ఒక సాయంత్రం యిద్దరం కలసి రోడ్డు వెంట నడుస్తుంటే అతడు వచ్చి నాతో వున్న వీడికి 'నమస్తే' అన్నాడు. సంప్రదాయం ప్రకారం వీడూ అన్నాడు- తరువాత నన్ను పరిచయం కూడా చేశాడు అతడు సిగరెట్ పాకెట్ తెరచి చేతి కిచ్చాడు ముగ్గురం ముట్టించాం.

గాలిలోకి పొగలు వూదుతూ సరదాగా నడిచి పోతుంటే చూసినవాళ్లు మేము ముగ్గురమూ ఒకే తరగతికి చెందిన ఆంతరంగిక స్నేహితులని అనుకున్నారేమో....నాకు ఏం తెలుస్తుంది? ...

ఒక సందు దగ్గిరకు రాగానే కొత్తగా వచ్చిన అతడు నన్ను గురించి యేదో మదనపడుతున్న వాడిలా వీడివంక చూశాడు ప్రశ్నార్థకంగా. వాళ్లభావం అంత తొందరగా ఊహించుకోలేకపోయినా. అప్పటికే ఏడు గంటలయినందువల్ల రేడియో దగ్గిరవార్తలు విని యింటికి వెడతానని నేను తప్పుకొన్నాను. వాళ్లిద్దరూ సందు మలుపు తిరిగి వెళ్లిపోయారు.

రాత్రి తొమ్మిదిన్నర గంటలకి వాసవీ నేనూ భోజనంచేసి రెండో ఆట సినిమాకి బయల్దేరి వెడుతున్నాం. వాళ్లిద్దరూ చెరొక స్త్రీని వెంట బెట్టుకుని మా ముందు నడిచి పోతూ వుండడం దీపాల ముందర స్పష్టంగా గమనించాము.

వాళ్ల వెంటవున్న ఇద్దరు పడుచులూ ఆ సందులోనే వుంటున్న వాళ్ళనీ, కులవృత్తిని ఆధారం చేసుకు జీవించే వేశ్యాంగనలనీ వాసవికీ నాకూ కూడా తెలుసు మీదు మిక్కిలి వాళ్లిద్దరూ అక్కచెల్లెళ్లుకూడాను. ఇక వీళ్ళ ఆంతర్యం యెంత గాఢమైనదో తెలుసుకోడానికి మాకు అట్టేసేపు పట్టలేదు.